www.netifocusnews.com

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

ఆదివారం 24, ఆగస్టు 2025 | పేజీలు: 04



# ఊరూరా.. పనుల జాతర

- ఇందిరమ్మ రాజ్యంలో అన్ని గ్రామాలు అభివృద్ధి
- గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దత్తత నియోజకవర్గం వనపర్తి
- వనపర్తి నియోజకవర్గానికి మరో 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరీకి వినతి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్):

తెలంగాణ రాష్ట్రంలో నేడు పనుల జాతర కార్యక్రమం కొనసాగుతుందని అందులో భాగంగానే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహిస్తున్నామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని పెద్దమందడి, వనపర్తి, శ్రీరంగాపురం మండలాల్లో పర్యటించిన ఆయన గ్రామపంచాయతీ కార్యాలయాలను ప్రారంభించి, అంగన్వాడి నూతన భవన మిగతా 2లో..



## ప్రతి వ్యవస్థలో పారదర్శకత ఉండేందుకే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశం

- వనపర్తిలో అవగాహన సదస్సుకు హాజరైన పివి శ్రీనివాసరావు, బోరెడ్డి అయోధ్య రెడ్డి, వైష్ణవి మెర్ల

2లో..







# చర్లపాలెం సేవకురాలు

- పాలకుర్తి గడ్డపై పరిఢవిల్లిన ఝాన్సమ్మ
- ఓటమెరుగని నేతను ఓడించిన వీరనారి
- బరిలో దిగిందంటే.. ఎవ్వరైనా బలాదూరే
- ఝాన్సీరెడ్డి రాకతో మారిన పాలకుర్తి రాజకీయం

పాలకుర్తి, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ ఓరుగంటి సైదులు)-ఆగస్టు 23:

ఆనాడు ఇప్పగూడెం, ఆటు పిమ్మట చెన్నూరు, ఇప్పుడు పాలకుర్తి.. నియోజకవర్గ పేరుమారిన కాంగ్రేస్ రాత మాత్రం మారలేదు. ఏనాడు కాంగ్రెస్‌కు ఈ ప్రాంత ప్రజలు పట్టం కట్టలేదు. కరుడుకట్టిన కాంగ్రెస్ వాదులున్నా.. చెక్కు చెదరని క్యాడర్ ఉన్నా.. ఏనాడు మూడు రంగుల జెండా ఇక్కడ రెపరెపలాడింది లేదు.. కాంగ్రెస్ ఎమ్మెల్యే అయ్యింది లేదు. ఇక్కడ కమ్యూనిస్టులను ఆదరించిన నేలిది.. వీరనారీ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తికి మిగతా 2లో..



# ప్రతి వ్యవస్థలో పారదర్శకత ఉండేందుకే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశం

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్):




ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసాన్ని కల్పించి, పారదర్శక పాలన అందించేలా చేయడమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర సమాచార కమిషనర్‌లు అభిప్రాయం వ్య క్తం చేశారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో సమాచార హక్కు చట్టం–2005పై పిఐఓలు, ఏపీఐఓలకు నిర్వహించిన అ వగా హన సదస్సుకు రాష్ట్ర సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాసరా వు, బోరెడ్డి అయోధ్య రెడ్డి, వైష్ణవి మేర్ల హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన వారికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య పూల మొక్కలను బహుకరించి స్వాగతం పలికారు. అనంతరం వారు పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఆ తర్వాత కమిషనర్ పీవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసాన్ని కల్పించి, పారదర్శక పాలన అందించేలా చేయడమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశమన్నారు. పౌర సమాజంలో అనేక వ్యక్తుల ఆలోచనల నుంచి పుట్టిందే ఈ సమాచార హక్కు చట్టం అని తెలిపారు. పిఐఓలు, ఏపీఐవోలు సమాచార హక్కు చట్టం అంటే తప్పించుకునే ధోరణిని వదిలేసి, ఈ చట్టాన్ని అర్థం చేసుకొని నిర్దిష్టంగా అమలు చేసి దేశంలోనే ఆర్టిఐ దరఖాస్తుల పరిష్కారంలో రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టేలా చేయాలని సూచించారు. పిఐఓ స్థాయిలో దరఖాస్తులను పరిష్కరిస్తే పై స్థాయికి వచ్చే అవకాశం ఉండదని, తద్వారా పెండింగ్ దరఖాస్తులు ఉండే అవకాశం కూడా ఉండదని చెప్పారు. గత మూడున్నర ఎళ్ళుగా సమాచార కమిషనర్ల నియామకం లేకపోవడంతో చాలా అప్లికేషన్లు పెండింగ్ లో ఉన్నాయని వాటిని ఈ జిల్లాల పర్యటన ద్వారా అందరికీ అవగాహన కల్పించి, పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పథకాలను సక్రమంగా అమలు చేసి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడంలో సమాచార హక్కు చట్టం పాత్ర కీలకమని తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రజలకు ప్రభుత్వం మీద విశ్వాసాన్ని కలుగజేస్తుందని, ప్రజలు కోరిన సమాచారాన్ని వారికి తెలియజేసే బాధ్యత అధికారులపై ఉందని గుర్తు చేశారు. ప్రతి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డు, అందులో పిఐఓ, ఏపీఐవో వివరాలు, అదేవిధంగా ప్రభుత్వ అధికారుల బాధ్యతలను తెలియజజేసే 4(1)(%ఎ%) తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. గత మూడున్నర ఏళ్లుగా రాష్ట్రంలో సమాచార కమిషన్ కు కమిషనర్ల నియామకం లేకపోవడంతో 18 వేల అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయని, జిల్లాల పర్యటన ద్వారా వాటిలో ఇప్పటివరకు 3500 దరఖాస్తులు పరిష్కరించినట్లు తెలిపారు. ప్రజలు కోరిన సమాచారాన్ని వారికి తెలియజేస్తే వారికి మీ పట్ల ప్రభుత్వం పట్ల విశ్వాసం పెరుగుతుందని తెలియజేశారు. వైష్ణవి మెర్ల మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తుదారు కోరిన సమాచారాన్ని సకాలంలో అందజేయాల్సిన బాధ్యత పిఐఓల పైన ఉందని గుర్తు చేశారు. మొదటి 30 రోజుల్లో వారికి తప్పనిసరిగా రిప్లై ఇవ్వాలని ఆమె గుర్తు చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పెండింగ్లో ఉన్న ప్రతి సమాచార హక్కు దరఖాస్తును పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులకు సమాచారం ఇవ్వగలిగేలా ఉన్నప్పటికీ కొందరు ఇతరులకు బదిలీ చేస్తున్నారని, అలా అనవసరంగా బదిలీ చేయవద్దని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ సమాచార హక్కు చట్టానికి సంబంధించి వస్తున్న దరఖాస్తులను పరిష్కరించడంలో కమిషనర్లు సూచించిన ప్రకారం అనుసరించి దరఖాస్తులను పిఐఓ స్థాయిలోనే పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని అన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో పెండింగ్ దరఖాస్తులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నార. సమావేశంలో అన్ని జిల్లా శాఖల అధికారులు, పిఐఓలు ఏపీఐవోలు పాల్గొన్నారు.

# ఊరూరా పనుల జాతర

(మొదటిపేజీ తరువాయి..)

నిర్మాణాలకు శంకుస్థా పనలు చేశారు. ముందుగా పెద్దమం దడి మండల బుగ్గపల్లి తండాలో నూతనంగా నిర్మించిన గ్రామపం చాయతీ భవనాన్ని ప్రారంభించారు. నేడు తండాలను గ్రామ పంచాయ తీలుగా గుర్తించి వాటి పరిపాలన సౌలభ్యం కోసం నూతన గ్రామపంచాయతీ భవనాలను ఏర్పాటు చేయిం చామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంత రం వెల్టూరులో నూతనంగా నిర్మించి న అంగన్వాడీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని అడ్డాకల్ మండల పరిధిలో బలిజిపల్లి, కన్మనూర్, చిన్న మునగాళ్ చేడు, పెద్ద మునగాల చేడ్, మూసా పేట్ మండలంలోని మహమ్మద్దుసేన్ పల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారు లకు రేషన్ కార్డులు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వనపర్తి నియోజక వర్గాన్ని దత్తత తీసుకున్నారని ఈ క్రమంలోనే వనపర్తి నియోజకవర్గానికి అదనంగా మరో 3500 ఇండ్లు అదనంగా కావాలని కోరగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, రైతు రుణమాఫీ, రైతు భరోసా లాంటి అనేక పథకాలను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం స్కూల్ తాండలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అమ్మపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం పెద్దగూడెం తండాలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం నాచహళ్లి గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. శ్రీరంగాపురం మండలం నాగసాని పల్లి గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇంటిని నిర్మించు కొన్న గొల్లవాల గోవిందమ్మ గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే దంపతులిద్దరికీ నూతన వస్త్రాలను అందించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంటి యజమాని కురుమూర్తి మాట్లాడుతూ.. సొంత ఇంటిని నిర్మించుకోవాలని ఏళ్ల తరపడి ఎదురుచూసిన నిర్మించుకోలేకపోయామని నేడు ఇందిరమ్మ రాజ్యంలో మా సొంత ఇంటి కల నెరవేరిందని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శాసనసభ్యులు మేఘా రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పెద్దమందడి మండలం వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసిలు వెంకటస్వామి, రమేష్ గౌడ్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మణిగిల్ల తిరుపతిరెడ్డి, నాయకులు సాయి చరణ్ రెడ్డి , వెంకటేశ్వర్ రెడ్డి, రమేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, గట్టు యాదవ్, గోపాల్ నాయక్, ఆంజనేయులనాయక్, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, వాల్య నాయక్, చంద్రశేఖర్ రెడ్డి, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, శ్రీహరి రాజు, దయాకర్ రెడ్డి, రంజిత్ కుమార్, యుగేందర్ రెడ్డి, బీరం రాజశేఖర్ రెడ్డి, వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చర్లపాలెం సేవకురాలు

(మొదటిపేజీ తరువాయి..)

చిహ్నమైన పోరాటాల గడ్డ ఇది... టీడీపీని అక్కున చేర్చుకున్న భూమి ఇది.. కానీ కాంగ్రెస్ జెండాను మాత్రం తన ఒడిలో నిలుపుకోలేదు. కాంగ్రెస్ అభ్యర్థులు ఎందరు నిలబడినా.. ఇక్కడ గెలిచింది లేదు.. ఇది చెన్నూరు, పాలకుర్తి ట్రాక్ రికార్డు.. కానీ ఎక్కడో వ్యాపారాలు చేసుకుంటూ.. వేల కోట్ల సామ్రాజ్ఞి అయి.. ఉండి ఖండంతారాల్లో ఇండియా ఖ్యాతిని చాటి చెప్పిన ఓ ప్రవాస భారతీయ మహిళ.. విలాసవంతమైన జీవితాన్ని వదులుకొని అనుకోకుండా మెట్టినింటి గడ్డకు సేవ చేయాలనే లక్ష్యంతో ఇండియాలో అడుగుబెట్టి.. తన మొట్టినింట రాజకీయ రంగ ప్రవేశం చేసి.. రాజకీయ ఓనమాలు తెలియకున్నా.. ఓటమెరుగని ధీరుడిగా రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న నేతను ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువులు నీళ్ళు తాపించి.. ఆపై తాను కాకుండా.. రాజకీయాల్లో కనీస పరిజ్ఞానం లేని తన ఇంటి కోడలును రాజకీయాల్లోకి దింపి ఆ నేతను ఓడించిన ధీశాలీ. ఆమేకు రాజకీయాలు తెలివు అన్నారు. ఆమేకు ఆస్తులున్నా.. కోట్లు ఉన్నా.. ఏమి అక్కరురానివి అన్నారు.. నాలుగు దశాబ్దాల నేత చేతిలో ఓడిపోయి.. ఓట్ల పేరుతో కోట్ల రూపాయలు పోగొట్టుకుని తిరిగి విమానమొక్కి.. మళ్ళీ అమెరికా బాట పడుతుందని అందరూ జోస్యం చేప్పారు. ఇక్కడ రాజకీయాల్లో నెగ్గడం అంటే అంతా ఆశామాషి కాదన్నారు.. ప్రత్యర్థి రాజకీయ జిమ్మిక్కుల ముందు.. ఈ అమెరికా మహిళలు ఏమి చేస్తారు.. పాపం అని నిట్టూర్చినవారు లేకపోలేదు. కానీ కాలం చాలా గొప్పది.. రాజకీయాల్లో తలపండిన నేతలను అనామకులు అనుకున్నవారు ఓడించి తీరిన సందర్భాలు కోకొల్లలు . అమెరికా నుంచి వచ్చి పాలకుర్తిలో ప్రజల మద్దతుతో రాజకీయ మేధావిగా భావించే వ్యక్తిని మట్టికరిపించారు. పాలకుర్తిలో మొదటిసారి మూడు రంగుల జెండా ఎగిరింది.. పాలకుర్తి కాంగ్రెస్ శ్రేణుల చిరకాల వాంచ నెరవేరింది.. ఇంతకు ఎవ్వరి గురించి ఇలా చెప్పకుంటున్నామో కాదా.. అని అనుకుంటున్నారా...? అదేనండి మన పాలకుర్తి ప్రజలు జేజమ్మ.. హనుమాండ్ల ఝాన్సమ్మ గురించే. మరెందుకాలస్యం పూర్తిగా చదవండి, చదివించండి.

**పాతరోజులు ఇలా..**

చెన్నూరు నియోజకవర్గం ఏర్పడక ముందు ఈ ప్రాంతమంతా ఇప్పగూడెం నియోజకవర్గంలో అంతర్భాగంగా ఉండేది. 1952–57 వరకు ఇప్పగూడెం నియోజకవర్గం ఉండేది. 1952లో ఇప్పగూడెం ఎమ్మెల్యేగా విఠల్‌రావు గెలిచారు. ఆ తరువాత 1957–2004 వంకు చెన్నూరు నియోజకవర్గం ఉంది. 2009లో పాలకుర్తి నియోజకవర్గం అయింది. అయితే చెన్నూరు నియోజకవర్గం పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, నెల్లికుదురు, తొర్రూరు, నర్సింహులపేట మండలాలు ఉండేవి. ఈ నియోజకవర్గం ఏర్పడినప్పుడు జరిగిన మొదటిసారి ఎన్నికల్లో పీడీఎఫ్ నుంచి ఎస్.వి.కే. ప్రసాద్ (ఎస్. వెంకట క్రీష్ణ ప్రసాద్) నెమరుగొమ్ముల యతిరాజారావుపై గెలిచారు. చెన్నూరు మొదటి ఎమ్మెల్యేగా ఒక కమ్యూనిస్టు నేత గెలవడం విశేషం. ఆ తరువాత యతిరాజారావు 1962లో గెలిచారు. ఆ తరువాత యతిరాజారావు సతిమణి విమలాదేవి 1967 లో గెలిచారు. 1972 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన కుందూరు మధుసూధన్‌రెడ్డి గెలిచారు. ఇది మొదటిసారి అని చెప్పవచ్చు.. కానీ ఈ ఎన్నిక చెల్లదంటూ యతిరాజారావు కోర్టును ఆశ్రయించగా, కోర్టు మదుసూదన్‌రెడ్డి ఎన్నికను చెల్లదని చెప్పడంతో కాంగ్రెస్ ఓడిపోయినట్లు అయింది. ఆ తరువాత రెడ్డి సామాజిక వర్గం నుండి ఎన్ని సార్లు పోటీచేసిన గెలవలేకపోయారు. యతీరాజారావు మీద పోటీచేయడం అంటే అంతా ఆశామాషి కాదనే కఠోర సత్యాన్ని గ్రహించారు. ఎవరు కూడ ముందుకు రాలేక పోయారు. ఆ తరువాత తిరిగి యతిరాజారావు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం, ఇక ఆయనే తిరుగులేని నేతగా చెన్నూరును ఏకచత్రాదిపత్యంగా ఏలారు. యతిరాజారావు రాజకీయ వారసుడిగా అడుగుపెట్టిన డాక్టర్ ఎన్.సుధాకర్ రావు 1999లో ఎమ్మెల్యేగా ఎన్నిక అయ్యారు. ఆ తరువాత రాష్ట్రంలో మారిన రాజకీయాల నేపథ్యంలో 2004లో డాక్టర్ దుగ్యాల శ్రీనివాసరావు టీ ఆర్ ఎస్ పార్టీ నుంచి తెలంగాణవాదంలో గెలిచారు.

**పాలకుర్తి చరిత్ర ఇలా..**

ఆ తరువాత 2009 ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం ఏర్పడింది. పాలకుర్తి, తొర్రూరు, కొడకండ్ల, పెద్దవంగర, దేవరుప్పుల, రాయపర్తి మండలాలతో పాలకుర్తి నియోజకవర్గం ఏర్పడటం జరిగింది. మూడు జిల్లాల పరిధిలో ఉండే పాలకుర్తికి 2014 లొ మొదటి ఎమ్మెల్యేగా ఎర్రబెల్లి దయాకర్‌రావు టీడీపీ నుంచి పోటీ చేసి గెలవడం జరిగింది. ఇక్కడ తెలంగాణవాదం బలంగా ఉన్న సమయంలో కూడా టీడీపీ కి పాలకుర్తి ప్రజలు పట్టం కట్టారు. 2019ఎన్నికల్లో దయాకర్ రావు టీఆర్ఎస్ నుంచి పోటీ చేసి గెలిచి మంత్రి అయ్యారు. రాజకీయంగా తిరుగులేని నేతగా ప్రజల్లో పేరున్న దయాకర్‌రావును 2023ఎన్నికల్లో అమెరికా నుంచి వచ్చిన పాలకుర్తి ప్రజల ఆరాధ్యదైవం.. జేజమ్మగా కొలిచే ఝాన్సమ్మ కుటుంబం ఓడించి సంపాదించుకున్న రికార్డులను, రివార్డులను తారుమారు చేసి అసాధ్యాన్ని సుసాధ్యం చేసి స్థానికేతర నేతను ఇక్కడ నుంచి సాగనంపి హ్యాట్రిక్ విజేతలుగా ఝాన్సీ యశస్వి రెడ్డిలు నిలిచారు. చెన్నూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులు సాధించలేని విజయం పాలకుర్తి నియోజకవర్గం అయిన తరువాత మొదటిసారి కాంగ్రెస్ అభ్యర్థిగా మామిడాల యశస్వినిరెడ్డి విజయడంకా మోగించి పాలకుర్తి గడ్డపై చరిత్ర సృష్టించారు. ఝాన్సీరెడ్డికి పౌరసత్వంలో జరిగిన జాప్యం కారణంగా ఝాన్సీరెడ్డి చిన్నకోడలు యశస్విని రెడ్డి రాజకీయాల్లో అడుగుపెట్టింది. అతి చిన్నవయస్సులోనే తాత వయస్సు ఉన్న యశస్విని రెడ్డి చేతిలో దయాకర్‌రావు ఓడిపోయారు. ఓటమెరుగని నేతగా పేరున్న దయాకర్‌రావును, కాంగ్రెస్ పార్టీ గెలవని చోట కాంగ్రెస్‌ను గెలిపించిన ఘనత రెండు ఝాన్సీరెడ్డికి, యశస్విని రెడ్డికి దక్కాయంటే.. అత్తా కోడల్ల రాజకీయ చతురత, కాంగ్రెస్ శ్రేణులు పట్టుదల, పాలకుర్తి ప్రజల మనోవాంఛ ఎలా ఉన్నాయో అర్థం అవుతుంది.

**వలసవాదులకు పాతర.. స్థానికుల జాతర**

వలసవాదుల విభజించి పాలించు సూత్రంలో రెడ్డి సామాజిక వర్గం ఐక్యత కొరవడింది. దీంతో వచ్చిన ప్రతిసారి ఎన్నికల్లో వలసవాదులే గెలుస్తున్నారు. దీంతో నియోజకవర్గంలో సామాన్య కార్యకర్తలకు తగిన గుర్తింపు ప్రాముఖ్యత కొరవడింది. తమ అడుగులకు మడుగులొత్తె వారికే నామినేటెడ్ పదవులు, కాంట్రాక్టు పనులు ఇస్తూ, విభజించు పాలించు సూత్రంతో ఏ సామాజిక వర్గం తోక జాడించిన కత్తిరించేవారు అణగదొక్కేవారు. దీంతో బలమైన నాయకులు లేక నియోజకవర్గం సుమారు 40 సంవత్సరాల పాటు వలస వాదుల చేతిలోనే బందీ అయిపోయింది. దీంతో భూకబ్జాలు సెటిల్మెంట్లు, అవినీతి అక్రమాలు మూడు పువ్వులు ఆరు కాయలు గా నియోజకవర్గం విరబూసింది విచ్చలవిడి రాజకీయాలకు వేదికగా తయారైంది. వలసవాదుల జిమ్మిక్కులతో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో తుడిచి పెట్టుకుపోయింది. కోలుకోలేని నష్టానికి గురైంది . అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న రెడ్డి సామాజిక వర్గం ప్రజల్లో ఐక్యత ఏర్పడింది. దీంతో నియంత పాలన ఎప్పుడు సమసి పోతుందో, స్థానికేతరుల నుండి నియోజకవర్గానికి ఎప్పుడు విముక్తి లభిస్తుందో అనే సమస్య ప్రజల్లో, రెడ్డి సామాజిక వర్గం ప్రజల్లో బలంగా వినిపించింది కనిపించింది. ప్రజల అకాంక్ష కనుగుణంగా స్థానికులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి సేవా రంగంలో కొనసాగుతూ పాలకుర్తి నియోజకవర్గం ప్రజల్లో వారు సుమారు 40, 50 సంవత్సరాల నుండి ప్రశంసలు అందుకుంటున్నారు. వారి ప్రతిభ సామర్థ్యాలను గుర్తించి వారినెలాగైనా రాజకీయాలకు రప్పించి వలసవాదుల నుండి నియోజకవర్గానికి విముక్తి కల్పించాలనే సంకల్పం బలంగా పునాదులు వేసుకుంది. ఇంతలొ వారి సంబంధికులు, రాజకీయ అగ్ర గన్యులు వారిని ఒప్పించి ఎన్నికల బరిలో నిలిచేందుకు ప్రణాళికలు రచించి వారిని పాలకుర్తి రాజకీయ ప్లాట్ ఫాంపై తీసుకువచ్చారు. దీంతో వలస వాదుల గుండెల్లో గుబులు మొదలయ్యింది. చేసేదేమీ లేక ఆదిలోనే అంతం చేయాలనే దురుద్దేశంతో ఎన్నారైగా స్థిరపడిన ఝాన్సీరెడ్డికి పౌరసత్వం అనే సాకులు చూపెడుతూ ఎన్నో ఆటంకాలు అవరోధాలు సృష్టించి వారిని రాజకీయ ప్లాట్ఫామ్ మీదకి రాకుండా చేశారు. అయినా ఝాన్సీ రెడ్డిలో పట్టుదల ఏ మాత్రం తగ్గలేదు, వెనకడుగు వేయలేదు. ప్రత్యర్థులు వేస్తున్న ఎత్తుకు పై ఎత్తులు చిత్తులు వారి ముందు పని చేయలేదు. వారి ఎత్తుగడలను చిత్తు చేస్తూ దీటుగా వారి కోడలు యశస్విని రెడ్డిని ఎన్నికల బరిలో నిలిపి అన్ని తానై గెలిపించుకొని తన విజయంగా తనని నమ్ముకుని వెనుక నుండి గెలిపించిన ప్రజల విజయంగా భావించి విజయం సాధించి రావులపాలనకు, స్థానికేతరుల పాలనకు చరమ గీతం పాడి పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండాను రెపరెపలాడించారు. విజయం సాధించారు. తిరుగులేని నాయకురాలిగా ప్రసిద్ధికెక్కారు.

# ఎరువుల విక్రయాలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**- రైతులు మోతాదులోనే ఎరువులు వాడాలి,**

**- యూరియా స్టాక్ పరిశీలన, రిజిస్టర్ల తనిఖీ....**

**- యూరియా పంపిణీలో ఎటువంటి లోపాలు సహించబోమని కలెక్టర్ హెచ్చరిక...**

**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్...**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి పోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 23:

రైతులు రసాయన ఎరువులు అధికంగా వాడితే అనర్థమేనని, వ్యవసాయ శాఖాధికారుల సూచనలను పరిగణంలోకి తీసుకొని తమ పంట పొలాల్లో ఎరువులను మోతాదులోనే వాడాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ రైతులకు సూచించారు.

శనివారం జిల్లా కలెక్టర్ అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని ఉప్పునుంతల ఆగ్రో రైతు సేవా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల విక్రయాలను రైతులకు అవసరమైన మేరకు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు యూరియా తీసుకున్న రైతుల వివరాలను రిజిస్టర్లో నమోదు చేశారా లేదా అని వివరంగా చూశారు. ఎన్ని ఎకరాలు ఉన్న రైతు.. ఎన్ని బస్తాల యూరియా



తీసుకున్నారు, వారి వివరాలను నమోదు చేసారా లేదా అని రిజిస్టర్ లను చెక్ చేసారు. అలాగే గోదాంలో ఉన్న స్టాక్ ని కూడా కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రైతులు రసాయన ఎరువులను అధికంగా వాడితే పంట దిగుబడులు తగ్గుతాయని, నేల దెబ్బతింటుందని హెచ్చరించారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను పరిగణలోకి తీసుకుని, భూమి స్వభావం, పంట అవసరాలకు తగ్గట్టుగానే ఎరువులను మోతాదులో వాడాలని రైతులకు సూచించారు. సరిపడా యూరియా ఉన్నప్పటికీ... కొరత సృష్టించాలని ప్రయత్నిస్తే చర్యలు తప్పవన్నారు. రైతులను ఎక్కువ సేపు వెయిటింగ్ చేపించకుండా యూరియా అమ్మకాలు త్వరగా కావాలన్నారు. రైతులకు అవసరమైన మేరకు జిల్లాలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు తమ పంట పొలాలకు అవసరమైన మేరకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని కలెక్టర్ సూచించారు. రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని, రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.





# ఆవులోనిబావి గ్రామంలో ఘనంగా అంకాలమ్మ బోనాలు

**- పూనకంతో చిందులేసిన యువకులు, మహిళలు...**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 23:



అచ్చంపేట నియోజకవర్గం లోని ఉప్పునూతల మండల%శీ% ఆవులోనిభావి గ్రామంలో శనివారం ఘనంగా తమ కుల దేవత అయిన అంకాలమ్మ బోనాల పండుగ కన్నుల పండుగ గ్రామస్తులు నిర్వహించుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రతి ఇంట్లో నుండి మహిళలు బోనంకొండ నెత్తినెట్టుకుని ఊరేగింపుగా డప్పు వాయిద్యాలతో, యువకులు, మహిళలు అమ్మవారి పూనకంతో ప్రధాన రహదారి వెంట ఆంకాలమ్మ ఆలయానికి చేరుకొని మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు ముందుగా బోనం అమ్మవారికి సమర్పించి పండ్లు, పూలు, నైవేద్యం పెట్టి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో కుటుంబ బంధుమిత్రులు రావడం పట్ల ఊరంతా పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం అంకాలమ్మ ఆలయం దగ్గర గ్రామస్తులు మేకలు, పొట్టేలు, కోళ్లను స్వామివారికి బలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బాలచంద్రయ్య, గోరేటి శంకర్, మల్లయ్య, ఆలూరు లింగమయ్య, ఏనీకా శివకుమార్, తాడూరు పర్వతయ్య, ఆలూరి సైదులు, మర్యాద అంబయ్యలతో పాటు మహిళలు, యువకులు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ సందర్శించిన మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్

తొర్రూర్ ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 24



పట్టణ కేంద్రంలోని పురపాలక న ం ష ౦ % శీ %, వె ౦ ప్మా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల కార్యాచరణలో భాగంగా శనివారం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యందు స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..మెప్మా ద్వారా ఉపాధి పొందిన మహిళలు ఆర్థిక పురోగతి సాధించేలా కృషి చేయాలన్నారు. పట్టణ ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే ప్రజలకు కూడా నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు.. సుమారు 7500 రూపాయలు విక్రయాలు జరిగాయని అన్నారు. సుమారు 250 మంది మహిళా సంఘం సభ్యులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టస్వామి, వార్డ్ ఆఫీసర్లు మెప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు..



# శ్రీకృష్ణుడి శోభాయాత్ర

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 23

పెద్దవంగర మండలంలోని శనివారం పుర వీధుల్లో శ్రీకృష్ణుడి ప్రతిమను అందంగా ముస్తాబు చేసి శ్రీకృష్ణుడి శోభాయాత్ర వైభవంగా కానులపడగా సాగింది. మహిళలు గోపికల వేషధారణలో డీజే పాటలకు కోలాటాలు వేస్తూ, ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి తొర్రూరు కమిటీ అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. ఎక్కడ శ్రీకృష్ణుడు ఉంటాడో ఆ ప్రాంతమంతా ఆనందమయంతో... పిల్లపాపలతో కళకళలాడుతుందని తెలిపారు. స్థానిక శ్రీకృష్ణ మందిరంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కైతోజ్ గణేష్, ఉడుత సంపత్, జమ్ముల యాకయ్య, తమ్మి అశోక్, దారం మధు, సైదులు, రాజు, శ్రీనివాస్, ఉమా, త్రైత జ్ఞానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై ప్రజల విశ్వాసం పెంచాలి

**- ప్రభుత్వ అందిస్తున్న ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలి...**

**- ఆరోగ్య కేంద్రంలో బీపీని చెక్ చేయించుకున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్...**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి పోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 23:



గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా, వైద్యులు స్థానికంగానే ఉంటూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వైద్యులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ శనివారం అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని ఉప్పునుంతల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఔషధ నిల్వలు, వార్డుల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై ప్రజలకు నమ్మకం పెరిగేలా వైద్యులు సమయపాలనతో మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని, వైద్యులు స్థానికంగానే ఉండి రోగులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కలెక్టర్ సైతం తన బీపీ ఎలా ఉందో అని ఆరోగ్య కేంద్రంలోనే చెక్ చేయించుకున్నారు. అనంతరం కలెక్టర్ రోగులతో ముఖాముఖిగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రోజువారీ ఓపి, ప్రసవాల వివరాలు, సాధారణ ప్రసవాల వివరాలతో పాటు భవిష్యత్తులో అంటువ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు కావలసిన మందులు సమృద్ధిగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలన్నారు. ముఖ్యంగా మహిళలు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. సమస్యలు ఉంటే వైద్య అధికారులను సంప్రదించాలని, వారు పరిష్కారం చూపుతారని భరోసా ఇచ్చారు.

# విద్యా నాణ్యతను పెంచి విద్యార్థులకు సులభంగా అందించాలి

**విద్యార్థులకు బోధన చేయడమే (టి ఎల్ ఎం) మేళ కార్యక్రమం...**

**వినూత్న బోధనా పద్ధతులను ప్రోత్సహించడం**

**విద్యా విషయాలపై విద్యార్థులకు ఆసక్తి కలిగించడం**

**తెలంగాణ ప్రజా ప్రభుత్వం విద్యాభివృద్ధికి పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తుంది...**

**ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ....**



ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్ట్ 23: వంగూరు మండలం కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి బోధనాభ్యసన సామాగ్రి మేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరయ్యాడు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి శనివారం ఎమ్మెల్యే మాట్లాడుతూ....మండల స్థాయి బోధనాభ్యాసన సామాగ్రి (టీఎంఎల్) మేళా అనేది పాఠశాలల్లో విద్యార్థులకు సులభంగా, వినూత్నంగా పాఠాలను నేర్పడానికి, వారికి విషయంపై ఆసక్తి కలిగించడానికి ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనా సామగ్రిని ప్రదర్శించే ఒక ప్రదర్శన అన్నారు. విద్యా విషయంపై ఉపాధ్యాయులు వినిత బోధన పద్ధతుల్లో విద్యార్థులకు ఆసక్తి కలిగే విధంగా ముందుకు తీసుకెళ్లడం తెలంగాణ ప్రజా ప్రభుత్వం విద్యాభివృద్ధికి పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు ఎంతగానో కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఈ మేళాలో ఉపాధ్యాయులు సృజనాత్మకంగా తయారు చేసిన వివిధ రకాల బోధనా పరికరాలను ప్రదర్శిస్తారు, ఇవి విద్యార్థుల అభ్యాసన ప్రక్రియను మెరుగుపరుస్తాయన్నారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవిఎన్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, ఎంఈఓ, హెచ్ఎంలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలి

**ఏఐపీకేయంఎస్ జిల్లా అధ్యక్షుడు వీరన్న**

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 23

రాష్ట్రంలోని కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేసి, వెంటనే రూ. 12000 ఇవ్వాలని ఏఐపీకేయంఎస్ అధ్యక్షుడు ముంజంపల్లి వీరన్న, టీయూసీఐ జిల్లా కమిటీ సభ్యులు చింత నవీన్ వీరన్న డిమాండ్ చేశారు. పెద్దవంగర మండలంలోని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తహశీల్దార్ వీరగంటి మహేందర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టి 18 నెలలు కావస్తున్న ఇప్పటివరకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయడం లేదని ఆరోపించారు. ఎన్నికల హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే గ్రామ సభలు నిర్వహించి, వ్యవసాయ కూలీలను గుర్తించాలన్నారు. వారికి ప్రత్యేకంగా ఐడీ కార్డులు ఇవ్వాలని, మూడు ఎకరాల లోపు భూమి కలిగిన సన్న, చిన్న కారు రైతులు ఏడాది పొడుగునా వ్యవసాయ కూలీగానే బతుకుతున్న వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలకు సమగ్రమైన చట్టం రూపొందించాలని కోరారు. కార్యక్రమంలో బిక్షం, యాకన్న, ఎల్లయ్య, సుమలత తదితరులు పాల్గొన్నారు.



# సోనాలి కోడి పిల్లలను రైతులకు అందజేత

తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 23

పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి చోరువతో తొర్రూరు మాజీ సర్పంచ్, నాన్న, పెదనాన్న ఫౌండేషన్ చైర్మన్ ధరావత్ రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం సహకారంతో వర్సిటీ డీన్ జె. చీనా నాయక్ తో కలిసి సుమారు 2 వేల మంది ఎస్టి, ఎస్సి రైతులకు సోనాలి కోడి పిల్లలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు 10 కోడి పిల్లలను అందజేశామని అన్నారు. రైతులకు పంపిణీ చేసే కోడి పిల్లల్లో 2 పుంజులు, 8 పెట్టెలు ఉంటాయన్నారు. 60 రోజుల్లో 2 నుండి 3 కేజీలు పెరుగుతుందన్నారు. పెట్టెలు రెండో నెల నుండి గుడ్లు పెడతాయని తెలిపారు. సోనాలి కోడి పిల్లలను పెంపకంతో రైతులకు లాభం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు



తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 23

సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారి మరణం సిపిఐ పార్టీ కి తీరని లోటుఅని ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు ఓమ బిక్షపతి, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ మాట్లాడుతూ మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయం ముందు కామ్రేడ్ సుధాకర్ రెడ్డి గార్కి సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కామ్రేడ్ సుధాకర్ రెడ్డి గారు, సమాజంలో పేదలు, కార్మికులు, రైతులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించడం తో పాటు, చట్ట సభలలో పోరాడినారని, వారు అన్నారు. విద్యుత్ చార్జీలు పెంపు, రైతు సంక్షోభం, కార్మికుల హక్కులు, వ్యక్తుల ఆర్థిక, సామాజిక హక్కుల రక్షణకు ఆయన జీవితం మొత్తం పోరాటం సాగించారని వారు అన్నారు. ముఖ్యంగా, 21 ఏళ్లకు ఓటు హక్కు ఉండేది దేశంలో రెండు దశాబ్దాల పాటు ఆయన 18 ఏళ్లకు ఓటు హక్కు కల్పించే విషయం తో పాటు,నిరుద్యోగ సమస్య నిర్మూలించి అర్హులు అందరికి ఉద్యోగాలు ఇవ్వాలని, చేసిన ఉద్యమంలో కీలకంగా నిలిచి, యువజన, విద్యార్థుల రాజకీయ హక్కులకు గట్టిగా నిలిచారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు పేర బోయిన కిరణ్ కుమార్, గణపురం లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, రైతు సంఘం నాయకులు కోటగిరి యకాంతం ,గ్రామ శాఖ కార్యదర్శిలు మందపురి శ్యామ్, అజ్మీర వీరన్న, యువజన నాయకులు క్రాంతి కుమార్, కుమారస్వామి, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# జి. ఓ నంబర్ 28 రద్దు చేయాలని నేడు సి పి ఎస్ ఉద్యోగుల బ్లాక్ డే

**- మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పాతపెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్**

**- సి పి ఎస్ ఉద్యోగుల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి**

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఆగస్టు 23

లింగాల మండల కేంద్రం లో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ మరియు తాసిల్దార్ ఆఫీస్ ముందు జరిగిన బ్లాక్ డే కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగుల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సనాతన భాగస్వామి

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిసంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఆగస్ట్ 23 న బ్లాక్ డే కు టీఎస్ సీపీఎస్ ఈ యూ రాష్ట్రశాఖ ఆదేశాల మేరకు జీవో.నెంబర్. 28 కి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేయడం జరిగింది. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలోనైనా సీపీఎస్ ఉద్యోగుల కష్టాలు తొలగి పోతాయని.. సీ.పీ.ఎస్ రద్దు చేసి పాత పెన్షన్ కల్పిస్తారనే ఉద్దేశంతో వేలాది మంది సీ.పీ.ఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయు లు ప్రత్యేక తెలంగాణ ఉద్యమం లో చురుకుగా పాల్గొన్నారన్నారు .నూతనంగా ఏర్పాటు చేయబడిన తెలంగాణ రాష్ట్రములో పాత పెన్షన్ అమలు చేస్తారా లేక నూతన పెన్షన్ విధానంలోనే కొనసాగుతారా అంటూ అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఒక లేఖ రాసింది. కానీ, అప్పటి ప్రభుత్వం నూతన పెన్షన్ విధానంలోనే తాము కొనసాగుతా మంటూ పిఎఫ్.ఆర్డీ.ఎ తో ఒప్పందం చేసుకుంది. తెలంగాణలోని ఏ ఒక్క ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాన్ని కూడా సంప్రదించకుండానే తెలంగాణ సీ.పీ.ఎస్ ఉద్యోగులు నూతన పెన్షన్ విధానంలోనే కొనసాగుతారంటూ 2014 ఆగస్ట్ 23 న జీవో ఎం.ఎస్ నెం. 28 ఇచ్చి సీపీఎస్ ఉద్యోగులకు ఉరితాడు బిగించింది. ఈ సీపీస్ కి విరుద్ధంగా ఉండే జీవో ఎమ్ ఎస్ నెంబర్ 28 ని రద్దు చేసి పాత పెన్షన్ నీ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పాండు నాయక్, డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ జీ, గిర్ధవరి అనిల్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ రమేష్ తో పాటు సంఘా నాయకులు రాజా, ధర ధర్మంసింగ్ శివకుమార్, సురేష్, కవితా రాణి, శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, శశికళ, సుజాత, యాదమ్మ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు...